
ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
ఆదివారం | 19 జనవరి, 2025 | పేజీలు : 6




**మహిళల లైంగిక వేధింపులపై అంతర్గత ఫిర్యాదుల కమిటీ**

# సంక్షేమ పథకాలు పేదలకు అందించేందుకు కృషి

## కార్యకర్తలతో ముఖాముఖి కార్యక్రమంలో ఎంఎల్‌ఏ బాలునాయక్



**ప్రజాపక్షం/చందంపేట:** నేరేడుగొమ్ము మండల గ్రామ పంచాయతీ పరిధిలోని పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన మండల ముఖ్య కార్యకర్తల ముఖాముఖి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ పాల్గొని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ప్రభుత్వం పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరికి అందించే విధంగా కృషి చేయాలని అన్నారు. పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనే విధంగా కార్యకర్తలను ప్రోత్సహించాలని, పార్టీ కోసం కష్టపడే కార్యకర్తకు తగిన గుర్తింపు గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన అన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు తీసుకువెళ్ళి అవగాహన కల్పించాలని సూచించా రు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మార్కెట్ కమిటి చైర్మన్ నాయిన జమున మాధవరెడ్డి, సిరాజ్‌ఖాన్, వెంకటయ్యగౌడ్, మండల పార్టీ అధ్యక్షులు కృష్ణయ్య, మాజీ ఎంపిపి బిక్కు నాయక్, మాజీ జడ్పిటిసి బాలునాయక్, సినియర్ నాయకులు యుగందర్‌రెడ్డి, పాపానాయక్, కొండల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు రాంసింగ్, సురేందర్‌రెడ్డి, బాస్వరెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నీలం ఆంజనేయులు, రమేష్, బాబురాం పాల్గొన్నారు.

## ఖిల్లా పార్కు ప్రారంభం



**ప్రజాపక్షం/దేవరకొండ:** దేవరకొండ ఖిల్లా పార్కును శనివారం సాయంత్రం దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ ప్రారంభించారు. దేవరకొండ ఖిల్లాను పర్యాటక కేంద్రంగా చేసేందుకు అన్ని విధాలుగా కృషి చేయనున్నట్లు తెలిపారు. ప్రజాపాలనలో దేవరకొండ పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయనున్నట్లు ఈ సందర్భంగా ఎంఎల్‌ఏ బాలునాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, వైస్ చైర్మన్ రహత్‌అలి, ఆర్డివో రమణారెడ్డి, మునిసిపల్ కమీషనర్ సుదర్శన్, సిరాజ్‌ఖాన్, పిఏసిఎస్ చైర్మన్ డా. వేణుధర్‌రెడ్డి, శ్రీశైలం, వెంకటయ్య, వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు స్వయం ఉపాధి కోర్సులలో శిక్షణ

**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్:** సెట్విన్ సాంకేతిక శిక్షణ సంస్థ ద్వారా నిరుద్యోగులకు,యువతకు స్వయం ఉపాధి కోర్సులలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అ సంస్థ ఇన్చార్జ్ ఎం.సరిత తెలిపారు. శనివారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ,యువకులకు టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్,బ్యూటీషియన్, ఎంఎస్ ఆఫీస్, ఎలక్ట్రీషియన్, కంప్యూటర్,ప్లంబర్, సెల్ రిపేరింగ్ లలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని వెల్లడించారు. కోర్సులను బట్టి మూడు నెలల నుంచి సంవత్సరం పాటు శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు. సాయంత్రం వేళలో వర్కింగ్ టీచర్స్ కు టీచర్ ట్రైనింగ్ కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఈ కోర్సులు పూర్తిచేసిన తర్వాత స్వయం ఉపాధి పొందవచ్చని, తమ సంస్థ ఆధ్వర్యంలో జాబ్ మేళాలు కూడా నిర్వహిస్తామని పేర్కొన్నారు.జిల్లాలోని నిరుద్యోగులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. నల్గొండ పట్టణంలోని దేవరకొండ రోడ్ లో గల ప్రతీక్ రెడ్డి ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల పక్కన గల సెట్విన్ సెంటర్లో దరఖాస్తులు చేసుకోవాలని .పూర్తి వివరాలకు 970504 1789 సెల్ నెంబర్ ను సంప్రదించాలని సూచించారు.

## అవకతవకలు పాల్పడినట్టు రుజువు చేస్తే దేనికైనా సిద్ధం

**నార్మూల్ మాజీ చైర్మన్ లింగాల శ్రీకర్ రెడ్డి వివరణ**



**పజాపక్షం/యాదగిరిగుట్ట:** తమ రెండేళ్ల ఏలాంటి అవకతవకలకు చోటు లేకుండా నార్మూల్ సంస్థను లాభాలు చేకూర్చే విధంగా కృషి చేశామని, తమ పాలకవర్గం అవకతవకలు పాల్పడిన్నట్లు రుజువు చేస్తే దేనికైనా సిద్ధమేనని నార్మూల్ మాజీ చైర్మన్ లింగాల శ్రీకర్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రస్తుత నార్మూల్ చైర్మన్ గూడిపాటి మధుసూదన్ రెడ్డి అవగాహన లేక విమర్శిస్తున్నారని అన్నారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. కేవలం నార్మూల్ సంస్థ స్తిరాస్తులకు విక్రయించేందుకే చైర్మన్ పదవి చేజిక్కించుకున్నాడన్న అనుమానం వస్తోందన్నారు. సంస్థలో 25 ఏళ్లు కాంట్రాక్ట్ పద్దతిన పనిచేస్తున్న ఉద్యోగులను కాపాడుకునేందుకు వారిలో 180 మంది ఉద్యోగులను ఎలాంటి లాభాపేక్ష లేకుండా నిబంధనల ప్రకారమే పర్మినెంట్ చేశామన్నారు. తమ హాయాంలో రూ.12 కోట్లలో రూ.6 కోట్లతో పెరుగు ఫ్లాంట్, నూతన బ్రాయిలర్స్తో పాటు నార్మూల్ భవనాన్ని సుందరీకరించామన్నారు. మిగతా రూ.6 కోట్లతో రోజుకు ఆదనంగా 60 వేల లీటర్ల పాలకు కట్టివ్వడంతోపాటు స్కిన్ మిల్క్ విక్రయాలకు వాడామన్నారు. రైతులకు లీటరుకు రూ. 5 బోనస్ ను కల్పించేందుకు వాడామని అన్నారు. మీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం పాల క్రయ, విక్రయాలు తగ్గిందన్నారు. రైతులకు లీటరుకు రూ. 1.50 తగ్గించారని అన్నారు. గతంలో రోజుకు 95 వేల పాలను విక్రయించినా సంస్థ నష్టాలో ఉంటే ప్రస్తుతం కేవలం 35 వేల లీటర్ల విక్రయిస్తే సంస్థ ఎలా నడిపిస్తారో చెప్పాలన్నారు. ఆడిట్ రిపోస్టు చూపిం చి ప్రభుత్వానికి రూ.45 లక్షల టాక్స్ కట్టకపోతే యాక్సిక్ బ్యాంకు లో రూ. 25 కోట్ల ఓడి ఉండదన్నారు. ఓడీని కాపాడుకునేందుకు మాత్రమే టాక్స్ కట్టా ల్సి వచ్చిందని చెప్పారు. కనీస జ్ఞా నం లేకుండా నార్మూల్ సంస్థను ఎలా నడిపించాలని భావిస్తున్నారో అర్ధం కావడం లేదన్నారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు సంస్థ ఎండీని అడిగితే చెబుతారని గుర్తు చేశారు. రూ.50 కోట్ల లోటు బడ్జెట్తో సంస్థ కొనసాగుతుందని నూతన ఎన్నికైన జనరల్ బాడీ తొలి సమావేశంలో చెప్పానన్నారు. నష్టాల్లో ఉన్న సమయంలో సంస్థను ఎలా కొనసాగిస్తున్నారో చెప్పాలన్నారు. పదేళ్ల కాలంలో అప్పటి కాంగ్రెస్ పార్టీ నాయకులు సైతం నార్మూల్ చైర్మన్ గా వ్యవహరించారని అన్నారు. కేవలం టీఆర్ ఎస్ పార్టీ శ్రేణులను మాత్రమే విమర్శించడం తగదన్నారు. విమర్శించాలని భావిస్తే అందరి పేర్లను బహిర్గతం చేయాలన్నారు. తాము అధికారంలోకి వస్తే ప్రభుత్వం నుంచి రూ.30. కోట్ల గ్రాం ట్ను తీసుకువస్తామని హామీనిచ్చి, అధికారంలోకి రాగానే ప్రభుత్వం నుంచి గ్రాంట్ రావని మాట మార్చ డం పాడి రైతులను మోసం చేసిన్నట్టేనని అన్నారు. మా పాలనలో చేపట్టిన అభివృద్ధి. ఖర్చు ఆదారాలతో సహా వివరణ ఇచ్చేందుకు సిద్దమేనని అన్నారు.



## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు వైద్యులు మెరుగైన వైద్య సేవలు అందిచాలని డీఎంహెచ్‌వో శ్రీనివాస్ అన్నారు. శనివారం పట్టణంలోని ఐఎంఏ భవనంలో పీహెచ్‌సీ వైద్యులకు, సిబ్బందికి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ పీహెచ్‌సీలకు వచ్చే రోగుల పట్ల సిబ్బంది మర్యాదపూర్వకంగా నడుచుకోని వైద్యం అందించాలని అన్నారు. వైద్యులు, సిబ్బంది సమయ పాలన పాటించాలని, ఆసుపత్రుల్లో అన్నిరకాల మందులు అందుబాటులో ఉంచాలన్నారు. కాగా మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు రూ.5.50లక్షల విలువ చేసే సర్జికల్ ల్యాబ్, ఇతర వైద్య పరికరాలను సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ తన కార్యాలయంలో పీహెచ్‌సీ వైద్యులకు అందచేశారు. కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు కల్యాణ్‌చక్రవర్తి, కృష్ణకుమారి, వేణుగోపాల్‌రెడ్డి, రవి, అరుంధతి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి కంటి ఆసుపత్రి సేవలు సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట:** శ్రీ సాయి కంటి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ సల్వాది రమేష్ కుమార్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు ఎస్పి నాగేశ్వర్ రావు, ఆర్‌డిఓ వేణుమాధవ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని హైటెక్ బస్టాండ్ సమీపంలో శ్రీ సాయి సేవా సమితి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన కంటి ఆసుపత్రిని వారు ప్రారంభించి మాట్లాడారు. కంటి సమస్యతో బాధపడుతున్న ప్రజలు శ్రీ సాయి సేవా సమితి సేవలను వినియోగించుకోవాలన్నారు. అనంతరం వైద్యులు రమేష్ మాట్లాడుతూ తన అనుభవంతో 18వేల ఆపరేషన్లు చేసి ఎన్నో అవార్డులు పొందానని తెలిపారు. పేద ప్రజలకు సేవ చేయాలనే ఆలోచనతోనే ఆసుపత్రిని ప్రారంభించినట్లు తెలిపారు. ప్రతి రోజు పేదలకు ఉచితంగా కంటి, రెటినా పరీక్షలు నిర్వహిస్తామని చెప్పారు. అవసరమైన వారికి మందులు, కంటి అద్దాలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సల్వాది భావన, విక్రమాదిత్య, సాయిరాం, చీదెటి వెంకట్రాంరెడ్డి, మున్సిపల్ సీనియర్ అసిస్టెంట్ ఎస్ఎస్ఆర్ ప్రసాద్ పాల్గొన్నారు.



## మోడల్ స్కూల్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండల పరిధి లోని లోతుకుంట మోడల్ స్కూల్‌లో (202526) విద్యా సంవత్సరానికి గానూ, 6వ తరగతి మరియు 7వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఖాళీల భర్తీకి ఆన్లైన్లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రయిసున్నీస బేగం తెలిపారు. విద్యార్థులు 28/02/2025 వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. పరీక్ష ఫీజు : ఎసి,ఎస్టి,బిసి, పిహెచ్‌సి & ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు రూ.125, ఓసి విద్యార్థులకు రూ.200 ఉంటుందన్నారు. మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష 13/04/2025న ఉదయం 6వ తరగతి విదార్థులకు మధ్యాహ్నం 7 నుండి 10వ తరగతి విద్యార్థులకు ఉంటుందన్నారు. https: telanganams.cgg.gov.in ద్వారా దరఖాస్తులు చేసుకోవాలన్నారు.

## దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్:** గిరిజనుల సంక్షేమం కోసం పని చేస్తున్న స్వచ్ఛంద సంస్థల నుండి భారత ప్రభుత్వం, మినిస్ట్రీ ఆఫ్ ట్రైబల్ ఎఫైర్ ఎన్‌జిఓ ద్వారా సహాయం అందించేందుకు స్వచ్ఛంద సంస్థల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి కె శంకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనుల సంక్షేమం కోసం పని చేస్తున్న స్వచ్ఛంద సంస్థలు సహాయం పథకంకు అర్హులని తెలిపారు. స్వచ్ఛంద సంస్థ నిర్వహకులు https://ngo.tribal.gov.in పోర్టల్‌లో ఫిబ్రవరి 15 వరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## పిఆర్‌పిఎస్ అధ్యక్షుడి ముందస్తు అరెస్ట్



**ప్రజాపక్షం/చిట్యాల:** నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటి కేంద్రంలో ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు నూనె వెంకటస్వామిని శనివారం తెల్లవారు జామున స్థానిక పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. జిల్లాలోని జాన్‌పహాడ్ ప్రాంతంలో ఆదాని సిమెంట్ పరిశ్రమ నిర్మాణం కోసం చేపట్టిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని అడ్డుకుంటారన్న నేపథ్యంలో అతనిని అరెస్ట్ చేశారు. ఈ అరెస్టను వెంకటస్వామి ఖండిస్తూ ప్రజాస్వామిక దేశంలో భావ ప్రకటన స్వేచ్ఛను హరించే చర్యలను ప్రభుత్వం మానుకోవాలని అన్నారు. తెల్లవారు జామున 4 గంటలకే తన గృహాన్ని ముట్టడించి అరెస్ట్‌కు పాల్పడటం సహేతుకమైన చర్యగా ఆయన అభివర్ణించారు.

## పాఠశాల ఆయాకు సహాయం

**ప్రజాపక్షం/ఆత్మకూర్(యం):** మండల కేంద్రంలోని సరస్వతి విద్యాలయం పాఠశాలలో ఆయాగా పనిచేస్తున్న రేణుక తండ్రి రాగీరు అంజయ్య అనారోగ్య కారణంతో ఇటీవల మరణించారు. పేదరికంలో ఉన్న వారి కుటుంబానికి పాఠశాల తరఫున రూ.10 వేలు, 25 కేజీల బియ్యం అందజేశారు. పాఠశాల కరస్పాండెంట్ తౌర్ర విష్ణు, ప్రిన్సిపాల్ పంజాల నర్సయ్య, వైస్ ప్రిన్సిపాల్ ఐలయ్య, ఉపాధ్యాయులు విష్ణు, యాసిన్, సుధాకర్, మహేశ్వరి, శైలజ, కృష్ణవేణి, లక్ష్మి ఉపేంద్ర, మమత, అప్రజిత సావిత్రమ్మ పాల్గొన్నారు.



## డాక్టర్ ఎఎస్ రావు టాలెంట్ టెస్టులో సిటీ టాలెంట్ విద్యార్థులు



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** ఐఐటి ఫౌండేషన్‌కు కొలమానంగా పరిగణిస్తున్న డాక్టర్ ఎఎస్ రావు అవార్డు కౌన్సిల్ వారు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహించిన 34వ సైన్స్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్ 2వ లెవల్‌లో జిల్లా కేంద్రానికి చెందిన సిటి టాలెంట్ స్కూల్ విద్యార్థులు సత్తా చాటినట్లు పాఠశాల కరస్పాండెంట్ ఆర్ ప్రకాష్ రెడ్డి తెలిపారు. శనివారం పాఠశాలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వ తరగతిలో వై ప్రజ్ఞారెడ్డి 3వ ర్యాంకు, ఎస్ సాయి గోకుల్ 5వ ర్యాంకు, బి ప్రణవి 19వ ర్యాంకు సాధించగా 9వ తరగతిలో ఆర్ వెంకటసాయి ప్రణవ్ 3వ ర్యాంకు, డి దినేష్ మల్లిక్ 4వ ర్యాంకు సాధించినట్లు తెలిపారు. మొత్తం 43 మంది విద్యార్థులు అర్హత సాధించగా అందులో తమ పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మురళీధర్, ఉపాధ్యాయులు, సిబ్బంది ఉన్నారు.

## ఘనంగా గోదాదేవి రంగనాథస్వామి కల్యాణం



**ప్రజాపక్షం/సూర్యాపేట:** జిల్లా కేంద్రంలోని బొడ్రాయిబజారు శ్రీ వేదాంత భజన మందిరంలో శనివారం గోదాదేవి రంగనాథ స్వామి కళ్యాణం, సీతా రామచంద్ర మాస కళ్యాణ మహోత్సవాన్ని అర్చకులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. గోదాదేవి రంగనాథ కళ్యాణ మహోత్సవం సందర్భంగా స్వామి వారికి పంచామృత అభిషేకం, స్వామివారికి పట్టు వస్త్రాలను దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో సమర్పించారు. వేద మంత్రోచ్ఛరణలు, సాంప్రదాయ పద్ధతిలో శాస్త్రోక్తంగా దేవాలయ అర్చకులు ధరూరి సింగాచార్యులు, రాఘవచార్యులు, రామానుజాచార్యుల ఆధ్వర్యంలో పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వర్లు, కార్యదర్శి నకిరేకంటి నాగరాజు, కోశాధికారి సోమ అశోక్, సోమ సుమన్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు వెంపటి సురేష్, వెంకటేశ్వర్లు, రాంమూర్తి, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బీమా పథకాలను బ్యాంక్ అకౌంట్ కలిగిన ప్రతి వినియోగదారుడు సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ శివప్రసాద్, మండల కేంద్రం టిజీవీబీ బ్యాంక్ మేనేజర్ పి.శిల్ప అన్నారు. శనివారం మండలంలోని పెద్ద పర్వతాపూర్ గ్రామ రచ్చ బండ వద్ద ఎస్ఎస్‌టి కీసర సిఎఫ్ఎల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జన సురక్ష శాచురేషన్ క్యాంపు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ పథకాలైన సుకన్య సమృద్ధి యోజన, ప్రధానమంత్రి సురక్ష యోజన, ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా పథకం, అటల్ పెన్షన్ యోజన వంటి పథకాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. 18 సంవత్సరాల నుండి 70 సంవత్సరాల వయసు గల బ్యాంకు ఖాతాదారులకు అనుకోని దుర్ఘటన దుర్మరణం, వైకల్యం కలిగినా బీమా పథకాలు వారి కుటుంబానికి అండగా నిలుస్తాయన్నారు. అనంతరం ఆర్బిఐ క్యాలెండరు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్‌టిసిఎఫ్ఎల్ మండల కో ఆర్డినేటర్ ఎల్లబోయిన విశ్వనాథ్, కౌన్సిలర్లు భాను శ్రీ, ఉమామహేశ్వరి, బ్యాంక్ క్యాషియర్ శ్రీధర్, సిబ్బంది నరేష్ , సిఎస్‌పి రమ్య, విబికె, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/మోటకొండూరు:** మోటకొండూరు మండలంలోని చామపూర్‌లో ఇటీవల వృద్ధాప్యంతో మరణించిన గంగపురం గోపయ్య దశదిన కర్మలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు యెల్లంల సంజీవరెడ్డి పాల్గొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, గోపయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అతని కుటుంబ సభ్యులకు రూ.5 వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మండల అధ్యక్షుడిగా వినోద్ కుమార్ నాయక్



**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** బిజెపి నూతన మండల పార్టీ అధ్యక్షునిగా మండలంలోని కంచల్ తండ గ్రామానికి చెందిన మాలోత్ వినోద్ కుమార్ నాయక్ నీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయి పదవి నుండి మొదలుకొని రాష్ట్రపతి వరకు హోర్దిక, కుల, మత, భేదాలు లేకుండా దేశం కోసం, ధర్మం కోసం, ప్రజల కోసం నిస్వార్థంతో పనిచేసే సాధారణ వ్యక్తులను సైతం భారతీయ జనతా పార్టీ గుర్తించి వారికి తగిన పదవులు కల్పిస్తుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తనకు మండల అధ్యక్షులుగా అవకాశం కల్పించినందుకు రాష్ట్ర అధ్యక్షులకు, జిల్లా అధ్యక్షులకు, మండల నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## సమర్ధవంతంగా రైతుభరోసా

**ప్రజాపక్షం/మునగాల:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా పథకం సర్వేను అధికారులు సమర్ధవంతంగా నిర్వహించాలని కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ అన్నారు. శనివారం మండలంలోని బరాఖత్‌గూడెం, నారాయణగూడెం, కృష్ణానగర్, నేలమర్రి, నర్సింహులగూడెం గ్రామాల్లో రెవిన్యూ అధికారులు, వ్యవసాయశాఖ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పలు టీంలుగా ఏర్పడి చేస్తున్న సర్వేను సమర్ధవంతంగా నిర్వహించాలని సూచించారు. వ్యవసాయానికి యోగ్యంకాని భూముల వివరాలను సేకరించి వాటి పూర్తి వివరణ ఇవ్వాలని కోరారు. మునగాల తహసిల్దార్ ఆంజనేయులు, వ్యవసాయశాఖ అధికారి బుంగరాజు, ఎఇవో రేష్మా, రెవిన్యూ అధికారులు శ్రీను, పంచాయతీ కార్యదర్శి శ్వేత, రైతులు పాల్గొన్నారు.


## పెద్దగూడెం నుండి ఉమెన్స్ కాలేజీకి బస్సు సౌకర్యం



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** మండలంలోని పెద్దగూడెం గ్రామం నుంచి ఉమెన్స్ కాలేజీ కోఠికి రాకపోకలు సాగేందుకు బస్సు సౌకర్యం కల్పించినందుకు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి గ్రామస్తులు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామస్తులు, విద్యార్థులు బస్సు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లిన వెంటనే ప్రత్యేక చొరవతో ఆర్టీసీ ఎండీతో మాట్లాడి రవాణా సౌకర్యాన్ని ఏర్పాటు చేసిన ఎమ్మెల్యేను అభినందించారు. శుక్రవారం గ్రామానికి వచ్చిన బస్సును కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఫకీరు నర్సిరెడ్డి ఆధ్వర్యంలో జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెద్దగూడెం మాజీ సర్పంచ్ మని పద్మా రెడ్డి, గ్రామస్తులు, బస్సు డ్రైవర్, కండక్టర్ పాల్గొన్నారు.

## ట్రాన్స్‌ఫార్మర్ కాపర్ కాయిల్ అపహరణ

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** మార్కెట్లో కాపర్ మెటల్‌కు ఉన్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొని దొంగలు ట్రాన్స్‌ఫార్మర్లను టార్గెట్‌గా చేసుకొని దొంగతనాలకు పాల్పడుతున్నారు. పోచంపల్లి మండలంలోని గౌసకొండ గ్రామ పరిధిలో ఉన్న గౌసకొండ రామలింగంపల్లి వెళ్లే దారి ప్రక్కన వంగూరి బుచ్చయ్య వ్యవసాయ క్షేత్రంలో ట్రాన్స్ఫారంలోనీ కాపర్ కాయిల్‌ను గుర్తు తెలియని వ్యక్తులు అపహరించిన ఘటన శనివారం ఉదయం చోటుచేసుకుంది. ఒక రైతు పొలానికి నీళ్లు పారించేందుకు నీటి మోటర్ స్విచ్ ఆన్ చేశారు. ఆ సమయంలో కరెంట్ లేకపోవడంతో ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు రాగా ట్రాన్స్‌ఫార్మర్‌ని పూర్తిగా పగలగొట్టి అందులో నుండి కాపర్ని దొంగిలించినట్టుగా గమనించి వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. దీని విలువ సుమా రు 60 నుంచి 70 వేలు ఉంటుందని తెలిపారు. ఈ మేరకు ఎస్సై భాస్కర్ రెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.





## రెండు ఇసుక లారీలు సీజ్, కేసు నమోదు

**ప్రజాపక్షం/చింతలపాలెం:** ఆంధ్రప్రదేశ్ నుండి అక్రమంగా లారీలలో ఇసుకను తరలిస్తున్న వాహనాలను నమ్మదగిన సమాచారం మేరకు పట్టుకుని సీజ్ చేసి, కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ అంతిరెడ్డి తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శనివారం తెల్లవారుజామున జగ్గయ్యపేట నుండి అక్రమంగా ఇసుకను లారీల ద్వారా తరలిస్తున్న దొండపాడు వద్ద లారీలను పట్టుబడిచేసి స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. ఒక ఇసుక లారీ హైద్రాబాద్‌కు, రెండవ ఇసుక లారీ మేళ్లచెరువుకు తరలిస్తున్నట్లు వాహనాల డ్రైవర్లు జడ నరేష్, షేక్ నాగసైదా లు తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## శ్మశాన వాటిక స్థలాన్ని పరిశీలించిన ఆర్‌డిఒ



**ప్రజాపక్షం/చింతలపాలెం:** మండల కేంద్రంలో దళిత సోదరులకు శ్మశాన వాటిక లేకపోవడంతో దళితులు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయంపై స్పందించిన మంత్రి ఆదేశాల మేరకు హుజూర్‌నగర్ ఆర్డీవో శ్రీనివాసులు శనివారం మండల కేంద్రంలో ఉన్న దళితులకు కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా దళిత సోదరులు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఆర్డీవో వెంట తహసిల్దార్ సురేందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి, సిపిఐ జిల్లా నాయకులు ఉస్తేల నారాయణరెడ్డి, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బాలచంద్రుడు, సిపిఐ నాయకులు వీరబాబు, కాంగ్రెస్ నాయకులు సురేందర్, రాజు, యేసు, ప్రభాకర్, రామారావు తదితరులున్నారు.

## సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

**ప్రజాపక్షం/గుండాల:** రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వంటి ప్రభుత్వ పథకాలు అర్హులైన నిరుపేదలకు అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన సర్వేలో భాగంగా శనివారం గుండాల మండల పరిధిలోని బండకొత్తపల్లి గ్రామంలో సర్వే నిర్వహిస్తున్న సిబ్బందితో కలిసి డిప్యూటీ తహశీల్దార్ నీలిమ సర్వేలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్వేను పకడ్బందీగా నిర్వహించి నిరుపేద లబ్ధిదారులను ఎంపిక చేయాలని సూచించారు. ఈనెల 21 నుండి 24 వరకు గ్రామాలలో నిర్వహించే గ్రామ సభలలో లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని పకడ్బందీగా సర్వేను నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేయాలని సూచించారు.



# ఆటోలోనే గర్భిణి ప్రసవం



**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** ప్రయాణిస్తున్న ఆటోలో గర్భిణీ మహిళా ప్రసవించిన సంఘటన శనివారం భువనగిరిలో చోటుచేసుకుంది. స్థానికులు 108 సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామంలో బీహార్ నుంచి పని కోసం వలస వచ్చి నివసిస్తున్నటువంటి గర్భిణి మహిళ కుష్బూ దేవి (30సం) ఉదయం 11 గంటల సమయంలో పురిటి నొప్పులు రావడంతో ఆమె భర్త అఖిలేష్ యాదవ్ ఆటో లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్నారు. ఈ క్రమంలో భువనగిరి ఎల్లమ్మ టెంపుల్ హైవే వద్ద ఆటోలోనే ప్రసవించడం జరిగింది. వెంటనే అప్రమత్తమ అయినా ఆటోడ్రైవర్ 108 అంబులెన్స్ కి సమాచారం అందించారు. వెంటనే సంఘటన స్థలానికి 108 అంబులెన్స్ సంఘటన స్థలానికి చేరుకునే లోపే ఆటోలో ప్రసవించిన మహిళ మూడో కాన్పులో పండంటి ఆడబిడ్డ కి జన్మ నివ్వడం జరిగింది. అది గమనించిన 108 సిబ్బంది వెంటనే నవజాత శిశువును, తల్లిని అంబులెన్స్ లోకి ఎక్కించుకున్నారు. మెరుగైన ప్రథమ చికిత్సను అందిస్తూ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి హుటాహుటిన తరలించారు. సకాలంలో స్పందించి తల్లి బిడ్డలను ఆసుపత్రిలో చేర్పిన 108 నియోనటల్ అంబులెన్స్ ఈఎంటి విశ్వం, పైలట్ అభిలాష్, 108 ఎమర్జెన్సీ అంబులెన్స్ ఈఎంటి రాజేందర్ పైలెట్ లింగస్వామి లను కుటుంబ సభ్యులు స్థానికులు అభినందించారు.

# ట్రాక్టర్ ఢీకొని యువకుడు మృతి



**ప్రజాపక్షం/మోటకొండూర్:** మోటకొండూర్ మండల కేంద్రంలో వారం రోజుల క్రితం విద్యుత్ పనుల కోసం ఉపయోగించే ట్రాక్టర్ ఢీకొని మల్ల నవీన్ తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. చుట్టు పక్కల ఉన్న ప్రజలు కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా సంఘటన స్థలానికి చేరుకొని హుటాహుటిన హైదరాబాద్ కామినేని హాస్పిటల్ తరలించారు. వైద్యులు మెరుగైన వైద్యం అందజేసినప్పటికీ అతని బ్రెయిన్ డెడ్ అయి కోమాలోకి వెళ్లి శుక్రవారం మృతి చెందడంతో శనివారం కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు మృతుని కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని కోరుతూ మోటకొండూర్ సబ్ స్టేషన్ ముందు రోడ్డుపై శవంతో బైఠాయించి ధర్నా చేశారు. పోలీసు ఉన్నతాధికారులు, విద్యుత్ కాంట్రాక్టర్‌తో చర్చలు జరిపి బాధిత కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తామని ప్రకటించడంతో ధర్నా విరమించి దహన సంస్కారాలు నిర్వహించారు. కాగా మృతుని అవయవములు దానం చేసినట్లు సమాచారం.

# నిరుపేదలకే పథకాలకు ఎంపిక చేయాలి



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:** ప్రభుత్వం జనవరి 26 నుండి అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు పథకాల ఎంపికలో నిరుపేద కుటుంబాలనే లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని సిపిఐ మండల కార్యదర్శి గుమ్మకొండ వెంకటేశ్వర్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. అధికారులు చేసేటటువంటి సర్వే పకడ్బందీగా నిర్వహించి, ఈనెల 21 నుండి 24 వరకు గ్రామాలలో నిర్వహించే గ్రామ సభలలో అధికారులు ప్రజలతో మమేకమై చర్చించి నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందేలా చూడాలని కోరారు. సర్వేలో ఎలాంటి తప్పులు దొర్లకుండా క్షేత్ర స్థాయిలో అధికారులు పకడ్బందీ సర్వేను చేసి అణగారిన, బడుగు బలహీన వర్గాల కుటుంబాలకు ప్రభుత్వం అందించే పథకాలను ఇవ్వాలని అన్నారు.

## మాజీ ఎంపిపి తండ్రిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండలంలోని కక్కిరేణి గ్రామంలో రామన్నపేట మాజీ ఎంపీపీ కన్నెబోయిన జ్యోతిబలరాం తండ్రి ప్రమాదవశాత్తు కిందపడి కాలు విరగగా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శనివారం వారి ఇంటికి వెళ్లి పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం, మాజీ సర్పంచ్ పిట్ట కృష్ణారెడ్డి, ఉప సర్పంచ్ ముప్పిడి దయాకర్, నాయకులు కన్నెబోయిన వెంకటేశం, వంగాల యాదయ్య, మల్లేశం, బాసాని స్వామి, బుర్ర శంకర్, లింగస్వామి, సత్యనారాయణ, వెంకన్న, రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.



## శుభకార్యానికి హాజరైన ఎల్లంల

**ప్రజాపక్షం/ఆత్మకూర్(యం):** మండల కేంద్రంలోని వైబిఆర్ ఫంక్షన్ హాల్లో కొండాపురం గ్రామ మాజీ ఉపసర్పంచ్ కొప్పుల మల్లారెడ్డి కుమార్తె, కుమారుని నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆలేరు నియోజకవర్గ సీనియర్ నాయకులు యెల్లంల సంజీవరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కొండాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, నాయకులు కట్టకోల హనుమంతు తదితరులు పాల్గొన్నారు.





## దినచర్యలను రాసుకోవడం అలవాటు చేసుకోవాలి

**ప్రజాపక్షం/చిట్యాల:** ప్రతి ఒక్కరు తమ దినచర్యలను రాసుకోవడం అలవాటు చేసుకోవడం శ్రేయస్కరంగా ఉంటుందని నల్లగొండ జిల్లా చిట్యాల మండల విద్యాధికారి పి సైదానాయక్ అన్నారు. స్థానిక విద్యావనరుల కేంద్రం ఆవరణలో శనివారం రోజున టిఎస్ పిఆర్‌టియు డైరీ, క్యాలెండర్లను ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా ఉపాధ్యాయులు ప్రతి రోజు భోదించే పాఠ్యాంశాలను ముందుగా రాసుకుని భోదిస్తే తమ భోదన ఫలప్రదంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. ప్రణాళికాబద్ధంగా భోదించే విద్య ద్వారా విద్యార్థులకు గుణాత్మక విద్య అందుతుందని సైదానాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు కంచరకుంట్ల సుధాకర్‌రెడ్డి, కోమటిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఉన్నత, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎం వెంకట్‌రెడ్డి, బి లుకేందర్‌రెడ్డి, వెంకటనర్సింహ్మాచారి, జి మాధవి, ఏ సత్తయ్య, వి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలందరికీ తీపి కబురు



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ప్రజలకు ఇచ్చిన గ్యారంటీ హామీలలో భాగంగా మరో నాలుగు పథకాలని ఈ గణతంత్ర దినోత్సవం రోజు ప్రవేశపెట్టబోతుందని తీపి కబురు చెప్పబోతుందని ఎండిఓ రాపర్తి భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన కేవలం సంవత్సరం దాటగానే హామీలకు కట్టుబడి ప్రజల్లో మరింత విశ్వాసం పెంచేందుకు రానున్న స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రజలను ఆకర్షించేందుకు మరో నాలుగు హామీలను ప్రవేశపెట్టి వీలైనంత తొందరగా లబ్ధిదారులకు చేరే విధంగా పక్క ప్రణాళికలు రచిస్తుంది. ఈ పథకాలకు సంబంధించి సన్నద్ధత సమావేశం ఇటీవలె పోచంపల్లి ఎండిఓ కార్యాలయంలో నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి సునంద ఆధ్వర్యంలో ఇన్చార్జి తహసిల్దార్ మండల వ్యవసాయ అధికారి మండల పంచాయతీ అధికారి అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఉపాధి హామీ సిబ్బంది హాజరయ్యారు.

## హామీలను అమలు చేయాలి

**ప్రజాపక్షం/తిరుమలగిరి:** అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిపిఎం సీనియర్ నాయకులు కడెం లింగయ్య అన్నారు. శనివారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అనంతారం గ్రామంలో డబుల్ బెడ్‌రూం ఇండ్లను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలన్నారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇస్తామని చెప్పి మాట తప్పడంతో ప్రజా ఆగ్రహానికి గురై అధికారం కోల్పోయారని కాంగ్రెస్ ప్రభుత్వం ఆ తప్పు చేయవద్దన్నారు. తొండ, నందాపురం, తిరుమలగిరి, నెల్లిబండతండ, ఈటూరు, మాలిపురం, వెలిశాల, జలాల్‌పురం, గుండెపూరి గ్రామాల్లో ప్రభుత్వం కొనుగోలు చేసిన భూములను పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమాలను నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కడారి లింగయ్య, చిత్తలూరి సోమయ్య, మట్టిపెల్లి లక్ష్మీ, పడమటిరెడ్డి నాగేష్, రాము పాల్గొన్నారు.



# పేదల పెన్నిధి ఎన్‌టిఆర్





**ప్రజాపక్షం/కోదాడ:** తెలుగుజాతీ గౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహానీయుడు ఎన్టీఆర్ అని కోదాడ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి ఓరుగంటి ప్రభాకర్ అన్నారు. శనివారం కోదాడ పట్టణంలో ఎన్టీఆర్ 29వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం పేదలకు అల్పాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎర్నేనిబాబు, డాక్టర్ సుబ్బారావు, జనపనేని కృష్ణ, వేమూరి సుధాకర్, కొల్లు వెంకటేశ్వరరావు, గౌని శ్రీనివాస్, గద్దె మురళి, చింతల కొండలు తదితరులు పాల్గొన్నారు.

మహానుభావుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ మాజీ చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు అన్నారు. శనివారం మండల పరిధిలోని నర్సింహపురం గ్రామంలో సామాజిక ఉద్యమకారుడు వేమూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహనికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం మండల పరిధిలోని ముకుందాపురం సమీపంలో ఉన్న ఇందిర ఆనాధశ్రమంలో వృద్దులకు పండ్లు, అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఓరుగంటి ప్రభాకర్, వేమూరి సత్యనారాయణ, కొల్లు వెంకటేశ్వరరావు, కనగాల నర్సింహరావు, నల్లూరి రవి, కిన్నెర వెంకటేష్, అల్లి చిన్నరామయ్య, బారి లక్ష్మయ్య, కనకరావు, జంగిలిగోపి, షేక్ సైదా, రామయ్య, చెరువుపల్లి లింగయ్య, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** తెలుగుజాతి గర్వించతగ్గ వ్యక్తి ఎన్‌టిఆర్ అని ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత గుండా రమేష్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని బాలభవన్‌లో ఎన్‌టిఆర్ 29వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుజాతికి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తీసుకవచ్చిన మహానీయుడు ఎన్‌టిఆర్ అన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యునతికి ఆయన చేసిన సేవలను గుర్తుచేశారు. బాలభవన్ సిబ్బంది డి ఎల్లయ్య, ఉమారాణి, సత్యనారాయణ సింగ్, అనిల్ కుమార్, సాయి చరణ్, వీరు నాయుడు, పద్మ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/మోతె:** మాజీ ముఖ్యమంత్రి, మహానటుడు నందమూరి తారక రామారావు బడుగు బలహీన వర్గాల అభ్యునతికి చేసిన సేవలు చిరస్మరణీయమని తెలుగుదేశం తెలంగాణ రాష్ట్ర వాణిజ్య విభాగం మాజీ ప్రధాన కార్యదర్శి కోడే వాసు అన్నారు. శనివారం మండల కేంద్రంతో పాటు తుమ్మలపల్లి, మామిళ్ళగూడం, విభళపురం, రాంపురం గ్రామాల్లో ఎన్‌టిఆర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బయ్య నారాయణ, మహేష్, రాములు, సైదులు, రవి, మెస్సయ్య, అఖిల్, వెంకటనర్సయ్య, వెంకన్న, సందీప్, హనుమంతు, నగేష్, కిషన్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/చిట్యాలః** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, సినీ నటులు నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని నల్లగొండ జిల్లా చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో ఆయన అభిమానులు శనివారం జరుపు కున్నారు. ఎన్‌టిఆర్ అభిమాన సంఘం నాయకులు ఉయ్యాల నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమా లలు వేసి నివాళులు అర్పించారు. ధోటి భిక్షం, కొత్త లింగస్వామి, తాడికొండ సత్తయ్య, ఉయ్యాల రాజు, సాగర్ల గంరాజు, ఉయ్యాల లింగ స్వామి, సుంకరి నర్సింహ్మా, మైల భిక్షం, గుండెబోయిన మల్లయ్య తదితరులున్నారు.



**ప్రజాపక్షం/ రామన్నపేట:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారకరామారావు 29వ వర్ధంతిని మండల కేంద్రంలోని సుభాష్ సెంటర్ టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఎన్‌టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణి చేశారు. కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షుడు మిర్జా ఫజల్‌బేగ్, పార్టీ నాయకుల బత్తుల సత్యం, నకిరేకంటి గణేష్, రాపోలు బలరా ములు, దుండిగల రాములు, చక్రపాణి, గాదె జాని, కురుమ మహేందర్, పున్నా వెంకటేశం, వడ్లకొండ నరసింహా, మహేందర్ ఉన్నారు.



**ప్రజాపక్షం/ఆత్మకూర్(యం):** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, తెలుగువారి ఆత్మగౌరవ ప్రతీక స్వర్గీయ నందమూరి తారక రామారావుకి భారతరత్న ఇచ్చి గౌరవించాలని తెలుగుదేశం పార్టీ ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జి, భువనగిరి పార్లమెంట్ ఆడ్ హక్ కమిటీ సభ్యులు కోరారు. మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు బొబ్బల పద్మా రెడ్డి, సామ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంటు పార్టీ కార్యదర్శి ఆడ్ హక్ కమిటీ సభ్యులు గుండా భాస్కర్, యాదగిరి గుట్ట మండల పార్టీ అధ్యక్షులు మచ్చ నరసింహ గౌడ్, ప్రధాన కార్యదర్శి కళ్లెం బాబురావు గౌడ్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పేదల పెన్నిది నందమూరి తారకరామారావు అని టీడీపీ పట్టణ అధ్యక్షుడు వడ్డెబోయిన శ్రీనివాస్ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టీఆర్ 29వ వర్ధంతిని పురస్కరించుకోని ఆయన విగ్రహానికి శనివారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. . కార్యక్రమంలో మైనార్టీ నాయకులు నసీరొద్దిన్‌బాబా, నాయకులు చిలకల వెంకన్న, ఏచూరి అనంతరాములు, వరలక్ష్మీ, గోపాలకృష్ణ, అంజిబాబు, మచ్చ సైదులు, బొంగరాల మట్టయ్య, నూకపంగు కాశయ్య, రావిరాల నాగేందర్, గర్దాస్



ప్రభాకర్, పొట్ల శంకర్‌రావు, నవీన్, శ్రీకాంతచారి, సైదులు, గంధం సత్యనారాయణ, దాసరాజు జయరాజు, వెంకటేశ్వర్లు, ఇండ్ల గణేష్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/దేవరకొండ:** విశ్వ విఖ్యాత నట సార్వభౌమ, తెలుగు జాతి ముద్దు బిడ్డ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం తెలుగుదేశం పార్టీ దేవరకొండ నియోజకవర్గ ఇంచార్జీ వస్కుల కృష్ణయ్య ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మండల అధ్యక్షులు గార్లపాటి శ్రీనివాస్, చందంపేట మండల అధ్యక్షులు చిలుకూరి బ్రహ్మాచారి, పిఏపల్లి అధ్యక్షులు సీతారాములు, టిఎన్ఎస్ఎఫ్ నల్గొండ పార్లమెంట్ అధ్యక్షులు వస్కుల రాజేష్, శ్రీను, సత్యం, జగన్, సుమన్, ధనయ్య, రాజశేఖర్, లాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/చండూరుః** మాజీ ఉమ్మడి ఆద్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు శ్రీ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి వేడుకలను శనివారం చండూరులో తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించుకున్నారు. మున్సిపాలిటీలోని కస్తాల ఎక్స్‌రోడ్డ్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిటిడిపి మహిళ విభాగం రాష్ట్ర కార్యదర్శి మొగుదాల పార్వతమ్మ , భువనగిరి పార్లమెంట్ కమిటీ మెంబర్ ఎండి షరీఫ్ , మునుగోడు నియోజకవర్గం టిడిపి నాయకులు అబ్బనగోని అంజయ్య యాదవ్, పార్టీ నాయకులు గంట అంజయ్య , బోడ బిక్షమయ్య, సాపిడి నర్సింహ్మా, సింగిరికొండ అనిల్ , నందగిరి కృష్ణయ్య, సాయం కనకయ్య పాల్గొన్నారు.

## ధర్నా విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/గుండాల:** కల్లు గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటూ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఈనెల 20న జరిగే ధర్నాను విజయవంతం చేయాలని తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటి సభ్యులు బత్తిని బిక్షంగౌడ్ కోరారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కల్లు గీత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, ప్రమాదవశాత్తు ఈత, తాటి చెట్ల పైనుండి పడి ప్రమాదానికి గురైన కార్మికులకు ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 20న జరిగే ధర్నాను కల్లు గీత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## కల్యాణలక్ష్మి వెరిఫికేషన్



**ప్రజాపక్షం/డిండి :** డిండి మండలం పడమటి తండాలో కళ్యాణ లక్ష్మీ అప్లికేషన్ విషయంలో ఏసిబి దాడుల వరకు వెలుగు చూసిన సంఘటనకు సంబంధించిన ఫైల్‌ను తహశీల్దార్ అంబటి ఆంజనేయులు శనివారం పడమటితండాకు వెళ్ళి విచారణ చేపట్టి దరఖాస్తు దారు నుండి వివరాలు తీసుకున్నారు. 2021 లో పెళ్ళి అయిన సంవత్సరం తర్వాత అప్లికేషన్ చేయడానికి గత కారణాలు తహశీల్దార్ అడగగా అకౌంట్ లేకపోవడంతో ఆలస్యమైందని ప్రసు తం తమ కూతురికి ఇద్దరు పిల్లలు ఉన్నట్లు దరఖాస్తు దారుడు తెలి పినట్లు తహశీల్దార్ ఆంజనేయులు తెలిపారు. నివేదికను ఉన్నతా ధికారులకు అందించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్ర మంలో మండల సర్వేయర్ ముత్తయ్య పాల్గొన్నారు.

## ముమ్మరంగా రైతు భరోసా సర్వే

**ప్రజాపక్షం/డిండి :** డిండి మండలంలో రైతు భరోసా సర్వే గ్రామాల వారీగా ముమ్మరంగా సాగుతుంది. శనివారం మండలంలోని ఎర్రారం గ్రామంలో రైతు భరోసా సర్వేను మండల తహశీల్దార్ అంబటి ఆంజనేయులు పరిశీలించారు. వ్యవసాయ సాగుకు యోగ్యమయ్యే భూములు, సాగుకు యోగ్యంకానీ భూముల వివరాలు పక్కాగా నమోదు చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రెహానా, మండల సర్వేయర్ ముత్త య్య, ఏఈవో సాయితేజ, జూనియర్ అసిస్టెంట్ శ్రీను, గ్రామ ప్రజలు రషీద్ తదితరులు పాల్గొన్నారు.



## విద్య, క్రీడా రంగాల్లో యువతను ప్రోత్సహించడమే లక్ష్యం

**ప్రజాపక్షం/మర్రిగూడ:** యువత లక్ష్యాన్ని నిర్దేశించుకుని క్రమశిక్షణ అంకిత భావంతో కృషి చేస్తే విజయం తప్పకుండా దరిచేరుతుందని యువజన నాయకుడు సామాజిక కార్యకర్త వల్లముల సంతోష్ యాదవ్ అన్నారు. మండలములోని ఎరుగండ్లపల్లి లో సంక్రాంతి పండుగ సందర్భంగా శ్రీ ముత్యాలమ్మ రియల్ ఎస్టేట్ ఆధ్వర్యంలో వారం రోజులుగా నిర్వహించిన శమీ వైపిఎల్ టు క్రికెట్ టోర్నమెంట్ శుక్రవారం రాత్రి తో ముగిసింది. నిర్వాహకులు సంతోష్ యాదవ్ విజేతలకు నగదు తో పాటు ట్రోఫీలను అందజేశారు. ప్రథమ బహుమతి కింద శ్రీరామ్ టీంకు 25 వేల రూపాయలు సాయి ఈశ్వర్ టీం కు 15000, అభి టీంకు పదివేల రూపాయలు నగదు తో పాటు ట్రోఫీలను మాల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దంటు జగదీశ్వర్ తో కలిసి అందజేశారు. టోర్నమెంట్ లో పాల్గొన్న మిగతా టీములకు ప్రోత్సాహక బహుమతులను ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ప్రత్యేక బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు కుక్కడపు యాదయ్య గౌడ్, డాక్టర్ రమణలు ఉన్నారు.



# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గోపాల్‌రెడ్డిని గెలిపిద్దాం

**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్:** జీవితమంతా విలువల కోసం నిలబడిన నిజాయితీ కలిగిన ఉద్యమాల ఉపాధ్యాయుడు పన్నాల గోపాల్ రెడ్డిని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అధ్యాపక ఉపాధ్యాయులను నల్లగొండ జిల్లా జేఏసీ నాయకులు డాక్టర్ తోట నరసింహాచారి కోరారు. ఈరోజు అంబేద్కర్ భవన్లో ప్రచార కర పత్రము ఆవిష్కరిస్తూ మాట్లాడుతూ ఉపాధ్యాయులారా తస్మాత్ జాగ్రత్త కాసుల కాశపడితే గోస పడుతారు తీయటి మాటలు నమ్మకండి పోటీలో ఉన్నవారు గతంలో ఏం వెలగ బెట్టారు ఆలోచించి ఓటు వేయ వలసిందిగా కోరారు. తెలంగాణ జన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్ మాట్లాడుతూ శాసనమండలిలో ప్రశ్నించే గొంతుక ఉపాధ్యాయ ఉద్యమ నేత గోపాల్ రెడ్డి నీ ఆశీర్వదించి ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు ఈచ్ వన్ టీచ్ టెన్, మౌత్ టు మౌత్ ప్రచారం చేసి విజేతగా గెలిపించండి అన్నారు. పన్నాల గొపాల్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ విద్యారంగా సమస్యలన్నీటితో పాటు ప్రధానంగా పక్క రాష్ట్రము ఆంధ్రప్రదేశ్లో స్పెషల్ టీచర్లకు



నేషనల్ ఇంక్రిమెంట్లు ఇస్తూ పెన్షనర్లకు వర్తింపజేసినది అదేవిధంగా తెలంగాణలోని స్పెషల్ టీచర్లకు వర్తింపజేసి పెన్షన్ను వర్తింపజేయాలని ప్రధాన డిమాండ్ తో ముందుకు వెళుతున్నాం. ప్రజా ప్రతినిధులకు ఎమ్మెల్యే, ఎంపీలకు ఐదు సంవత్సరములు పని చేస్తే పెన్షన్ ఇస్తున్నారు కానీ పోటీ పరీక్షలో నెగ్గి 30 సంవత్సరములు పైగా ప్రభుత్వములో సేవ చేసిన అధ్యాపక, ఉపాధ్యాయులకు పెన్షన్ ఇవ్వకపోవడం విచారకరం అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన నాగేశ్వరావు దూదిపాల భాస్కర్ రెడ్డి,ఎన్ జయ వెంకటనారాయణ,బి గోపాల్ రెడ్డి,కె వెంకట రెడ్డి ,నాయుడు ,ఎం యాదయ్య ,దాడి భాస్కర్ రెడ్డి, బి పాండరీ,వి వెంకటరెడ్డి, సాగర్ పాల్గొన్నారు.


## నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

**ప్రజాపక్షం/చండూరు:** కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మునుగోడు మండల కేంద్రంలోని ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో నేడు నిర్వహించే ఉచిత కంటి వైద్య శిబిరాన్ని చండూరు , గట్టుప్పల , మునుగోడు మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ వైద్య శిబిరం ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు నిర్వహించడం జరుగుతుంది. వైద్య శిబిరానికి వచ్చే ప్రజలకు గ్రామాల నుంచి ఉచిత ప్రయాణం వసతి కల్పించారు. కంటి పరీక్షలు చేయించుకునే వారు తమ ఆధార్ కార్డు జీరాక్స్ ,ఫోన్ నెంబర్‌ను తీసుకొని రావాలని తెలిపారు.

## పదివేలు ఆర్థిక సహాయం

**ప్రజా పక్షం/మర్రిగూడ:** మండలంలోని ఎర్రగండ్లపల్లి గ్రామములోని పేద కుటుంబానికి చెందిన తంజావూర్ రాజు మృతిచెందగా వారి కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం సోమవారం వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పులిమామిడి నర్సిరెడ్డి ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ డైరెక్టర్ జమ్ముల వెంకటేష్ గౌడ్, నిమ్మ రాజు రమేష్, పెద్ద యాదయ్య, జంగయ్య, చిన్న యాదయ్య బొమ్మిడి యాదగిరి రెడ్డి వెంకటేష్ లింగం తదితరులు ఉన్నారు.

## మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హౌస్ అరెస్టు



**ప్రజాపక్షం/నార్కట్ పల్లి :** మిర్యాలగూడ లో నిర్మిస్తున్న దామరచర్ల,యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమానికి వెళ్లకుండా నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ను పట్టణంలోని తన నివాసం లో స్థానిక ఎస్ ఐ క్రాంతికుమార్ ఆధ్వర్యంలో గృహ నిర్బంధం చేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఐ అంజి రెడ్డి,హెడ్ కానిస్టేబుల్ రమేశ్, కానిస్టేబుల్ గిరి, శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## కుమ్మరులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలి

**ప్రజాపక్షం/నార్కట్ పల్లి:** తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం రాష్ట్ర కార్యదర్శి రాధారపు భిక్షపతి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం నూతన క్యాలెండర్ ను నకిరెకల్ నియోజకవర్గ శాసనసభ్యులు వేముల వీరేశంను నకిరేకల్‌లోని క్యాంపు కార్యాలయంలో కలిసి అందజేశారు. అనంతరం నియోజకవర్గంలో ఉన్నటువంటి పలు కుమ్మర్ల సమస్యలను పరిష్కరించాలని ఆయనకు విన్నవించుకోవడం జరిగిందని బిక్షపతి తెలిపారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేశం, జిల్లా కోశాధికారి చిట్టిమళ్ళ దశరథ, నాగార్జునసాగర్ నియోజకవర్గ అధ్యక్షులు ఎలిజాల వెంకన్న ,జిల్లా సలహాదారులు నిమ్మనగోటి లింగయ్య, మండల శాఖ అధ్యక్షులు నిమ్మనగోటి వెంకన్న, మండల శాఖ కోశాధికారి మిడిదొడ్డి రాజు,గ్రామశాఖ



అధ్యక్షులు రాధారపు యాదగిరి,ప్రధాన కార్యదర్శి మాసంపల్లి సైదులు,ఉపాధ్యక్షులు బండారు సత్యానారాయణ, నాయకులు రాధారపు గోపాల్,రాధారపు దేవయ్య,రాధారపు సైదులు, రాధారపు కృష్ణయ్య,తాడూరి చంద్రం చిట్యాల నాయకులు,బొడ్డుపల్లి వినోద్,మాసంపల్లి సురేందర్,ప్రేమ్ కుమార్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసాపై క్షేత్రస్థాయి పరిశీలన



**ప్రజా పక్షం/మర్రిగూడ:** రైతు భరోసా సర్వేలో భాగంగా సోమవారం కొండూరు, సారంపేట, కొట్టాల, బట్లపల్లి , కోదాస్ పెల్లి, గ్రామాలలో రెవెన్యూ సిబ్బంది, వ్యవసాయ శాఖ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో కలిసి, రైతు భరోసా పై సర్వే నెంబర్ల వారిగా పరిశీలన చేసి ఇట్టి నెంబర్లలో ఇల్లు కట్టిన, వ్యవసాయ యోగ్యం గాని గుట్టలు ఉన్నట్లయితే రైతు భరోసా పేర్లతో సహా గ్రామ సభలో ప్రకటిస్తామని తాసిల్దార్ బి శ్రీనివాసు తెలిపారు, ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎం హేమలత, సిబ్బంది, ఉన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** భువనగిరి మండలం రాజపూర్ గ్రామానికి చెందిన ఓరుగంటి నరసింహ, కోట ఎల్లయ్య, ఎస్‌కె మున్నాబిలు అనారోగ్యంతో మృతి చెందారు. ఈ మేరకు శనివారం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్ మృతుల కుటుంబాలకు రూ.5000 చొప్పున రూ. 15000లను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సందీప్, పండుగ కిరణ్, బాలరాజ్, యాకూబ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సిపిఐ(ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయలి




**ప్రజాపక్షం/ నాంపల్లి:** ఈనెల 25 నుండి 28 వరకు రంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగే సిపిఎం బహిరంగను ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు పాలడుగుల నాగార్జున కోరారు. శనివారం మండల కేంద్రంలో సిపిఎం రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల కోసం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందని రాష్ట్రంలో ప్రాజెక్టుల సమస్యలు, భూమిలేని నిరుపేదల సమస్యలు, కార్మిక హక్కులు కార్మిక చట్టాలు రక్షణకై ఉద్యమాలు కొనసాగిస్తుందని అన్నారు.నిరంతరం పేదలు కార్మికులు ఉద్యోగులు కష్టజీవులు హక్కుల కోసం పోరాడుతుందని ప్రజాస్వామ్య లౌకిక విధానం సామాజిక న్యాయం కోసం అంకిత భావంతో ఉద్యమిస్తున్న పార్టీ అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి సిపిఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి, లక్ష్మయ్య, వెంకటయ్య, జైపాల్ రెడ్డి, యాదగిరి, సైదులు, గోపాల్, లక్ష్మయ్య, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## నాట్య ప్రదర్శన




**ప్రజాపక్షం/యాదాద్రి :** భువనగిరిలోని మానేపల్లి హిల్స్ లోని స్వర్ణగిరి శ్రీ యాదాద్రి తిరుమల దేవస్థానంలో వైకుంఠ ఏకాదశి ఉత్సవాల్లో భాగంగా హైదరాబాద్‌కు చెందిన శ్రీ ఇషా స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ నాట్యాలయం నాట్యాచార్యులు సంతోష్ గుప్త , శిరీషల ఆధ్వర్యంలో వారి శిష్య బృందం నాట్య ప్రదర్శన ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం చైర్మన్ రామారావు మరియు నిర్వాహకులు మురళీకృష్ణ, గోపికృష్ణ, నాట్యాచార్యులు సంతోష్ గుప్త, శిరీష, పాఠశాల విద్యార్థినులు వారి తల్లిదండ్రులుపాల్గొన్నారు.

## ఉద్యమకారుల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/వలిగొండ :** మానుకోటలో జరగబోయే తెలంగాణ ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న పిలుపునిచ్చారు. శనివారం వలిగొండ మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీల నెరవేర్చాలని ఉద్యమకారులకు 250 గజాల ఇళ్ల స్థలాలను ఇవ్వాలని ఆయన అన్నారు. గత ప్రభుత్వం మాదిరిగా సీఎం రేవంత్ రెడ్డి ఉద్యమకారులను విస్మరించకుండా తెలంగాణ సాధనలో భాగస్వామ్యమైన ప్రతి ఒక్కరిని గుర్తించాలని ఆయన కోరారు.

## ఎన్టీఆర్ వర్ధంతి

**ప్రజాపక్షం/తుర్కపల్లి:** మండల కేంద్రంలో శనివారం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక నాయకులు ఎన్టీఆర్ వర్దంతి పురస్కరించుకుని తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు గుండా భాస్కర్ అధ్యక్షతన ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పలు దవాఖానాలో పేషేంట్లకు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మండల టీడీపీ అధ్యక్షుడు మచ్చ నరసింహ గౌడ్, ప్రధాన కార్యదర్శి కళ్లెం బాబురావు గౌడ్, ఎడపల్లి సత్తయ్య లక్ష్మణ్ నాయక్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఆకుల రాములు, జల కొండయ్య తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ నాయకుడు ప్రమోద్ కుమార్‌కు సతీ వియోగం

**ప్రజాపక్షం/భువనగిరి :** టిపిసిసి జనరల్ సెక్రెటరీ, భువనగిరి మున్సిపల్ కౌన్సిల్ సభ్యుడు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పోత్నక్ ప్రమోద్ కుమార్ సతీమణి పోత్నక్ రోజ శనివారం సాయంత్రం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందింది. గత వారం రోజులుగా అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆమె మరణించడం పట్ల అన్ని రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు సంతాపం వ్యక్తం చేశారు.

# క్రీడాకారులు తమ ప్రతిభతో జాతీయస్థాయికి ఎదగాలి

**కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని**





**ప్రజాపక్షం/పాల్వంచ :** గెలుపు, ఓటమిని క్రీడాకారులు సమానంగా తీసుకొని క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు క్రీడాకారులకు సూచించారు. పాల్వంచ లోని డిగ్రీ కళాశాల గ్రౌండ్‌లో నిర్వహించిన కోకో, కబడ్డీ ఆటలలో గెలుపు పొందిన విజేతలకు ముఖ్యఅతిథిగా హాజరైన కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు జట్లకు బహుమతులు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ.. భద్రాద్రి జిల్లాలో క్రీడాకారులకు కొదవలేదని, వారికి కావాల్సిన సదుపాయాలు, సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పద్మ మాట్లాడుతూ..కాలేజీకి ప్రహరీ గోడ, ఇతర సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. జిల్లా స్థాయిలో రాణించిన క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలోనూ ప్రతిభ కనబర్చి జిల్లాకు వన్నె తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ తహసీల్దార్ వివేక్, కళాశాల లెక్చరర్స్, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్‌పాషా, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, సీపీఐ పట్టణ, మండల కార్యదర్శులు అడుసుమల్లి సాయిబాబు, వీశంశెట్టి పూర్ణచందర్‌రావు, సీపీఐ నాయకులు మన్నెం వెంకటేశ్వరరావు, విజయ్, ముత్యాల కిరణ్‌కుమార్, వైఎస్ గిరి, యాకయ్య, ఆదినారాయణ, రామ్, చందర్ పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్‌టిఆర్ 29వ వర్ధంతి



**ప్రజాపక్షం/భద్రాచలం :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పలు చోట్ల ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళ్లర్పించారు. ప్రధానంగా భద్రాచలం పట్టణంలోని కూనవరం రోడ్‌లో ఉన్న నిలువెత్తు విగ్రహానికి గజమాలను వేసి నివాళ్లర్పించారు. ఈ వర్ధంతి కార్యక్రమానికి ముఖ్యాతిథిగా విచ్చేసిన స్థానిక ఎంఎల్‌ఏ డా.తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ తెలుగుజాతి కీర్తిని దశదిశలా చాటిన ఏకైక రాజకీయ వేత్త, మహానాయకుడు ఎన్‌టిఆర్ అన్నారు. పార్టీ ఏర్పాటు చేసిన అనతి కాలంలోనే రాజకీయ కురక్షేత్రంలో విజయాన్ని సాధించి ముఖ్యమంత్రి పదవిని అదిరోహించారని చెప్పారు. ఆయన భౌతకంగా మనమధ్య లేకున్నా ఆయన ఆశయాలు, స్ఫూర్తి ప్రతీ తెలుగువాని నరనరాల ఉన్నాయని, ఎన్ని ప్రాంతీయపార్టీలు పుట్టుకొచ్చినప్పటికీ తెలుగుదేశం పార్టీకి ఓ ప్రత్యేకత ఎప్పటికీ ఉండిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొడాలి శ్రీనివాస్, షేక్ అజీం, కంభంపాటి సురేష్, అబ్బినేని శ్రీనివాస్,కుంచాల రాజారామ్, కేనేరు రాము, అడుసుమల్లి జగదీష్, చళ్లగుళ్ల నాగేశ్వరరావు, కొర్లపాటి రాము, దేశప్ప, చిట్టిబాబు, దాసయ్య, సీత, గౌతమి, అచ్యుత రావు, చంటి, అశోక్, ఆకోజ్ సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్‌టిఆర్ వర్ధంతి వేడుకలు



**ప్రజాపక్షం/ఏన్కూరుః** మండల కేంద్రమైన ఏన్కూరులో దివంగత నేత ఉమ్మడి ఆధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలు శనివారం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కొనకంచి రామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల నాయకులు, కార్యకర్తలు ప్రధాన కూడలిలో గల ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. టిడిపి మాజీ ఎంపిపి ఆర్‌ఎం వరలక్ష్మి, మాజీ జెడ్పిటిసి కోపెల శ్యామల చేతుల మీదుగా పండ్లు పంచిపెట్టారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ ఎన్‌టిఆర్ సినీ రంగంలో ఎన్నో పాత్రలో పోషించి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. నిరుపేదలకు రూ.2లకే రేషన్ బియ్యం అందించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. దేశ రాజకీయాల్లో తెలుగుజాతిని కాపాడిన గొప్ప నాయకుడని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాళ్లూరు అప్పారావు, ఆరెం రామయ్య, నామ వెంకయ్య, మాదినేని బాబురావు, మేడా ధర్మారావు, జాస్తి జనార్ధన్, పొన్నం హరికృష్ణ, సాయిలు, నాగయ్య, కొమ్మూరి శంకరయ్య, మాదినేని అశోక్, కంచర్ల శ్రీను, వేణు తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర్లుకు అండగా ఉంటాం

**మున్నూరుకాపు సంఘం జిల్లా నాయకులు**



**ప్రజాపక్షం/కొణిజర్ల :** మండల పరిదిలోని తనికెళ్లగ్రామానికి చెందిన పెంటికల వెంకటేశ్వర్లు ఇటీవల ప్రమాదంలో పెద్దప్రేగు పగిలిపోయి ప్రాణాపాయస్థితిలో కొట్టుమిట్టాడుతున్నాడు. శనివారం మున్నూరుకాపు సంఘం జిల్లా నేతలు ప్రాణాపాయస్తితిలో ఉన్న వెంకటేశ్వర్లును ఆరోగ్య ఆసుపత్రిలో పరామర్శించారు. పెద్దప్రేగుకు మర్పిడి శస్త్ర చికిత్స చేశారు. డాక్టర్‌లను రోగి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. అత్యధిక ఖర్చు కావడంతో ఆరోగ్య హాస్పిట్ చైర్మన్ డాక్టర్ సుమంత్ మానవతా ధృక్పదంతో ఆలోచించి డాక్టర్ల బృందంతో వైద్య సహాయాన్ని అందిజేస్తున్నారని తెలిపారు. కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. తల్లి, భార్య, పిల్లలను ఓదార్చారు. భయపడొద్దని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపుసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆకుల గాంధీ, జిల్లా అధ్యక్షుడు పారా నాగేశ్వరరావు, సీనియర్ పాత్రికేయులు ఆకుతోట ఆదినారాయణ, సంఘం సీనియర్ నాయకులు తోట రామారావు, పట్టణ అధ్యక్షుడు మదూరి పూర్ణ, సంఘం నాయకులు ముత్యం ఉప్పలరావు, జిల్లా కాంగ్రేస్ నాయకులు తాళ్లూరి హనుమంతురావు, బిఆర్ఎస్ నాయకులు గుండ్లపల్లి శేషగిరిరావు, తనికెళ్ల గ్రామం సిపిఐ నాయకులు పివిరావు, ఎస్టీయు సంఘం నాయకులు లేడిబోయిన గోపాల్‌రావు, పాల్గొన్నారు.

# రూ.11 లక్షల గంజాయి పట్టివేత

**- ఇద్దరు అరెస్ట్ - కారు, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం**

**ప్రజాపక్షం/భద్రాచలం :** ఒడిస్సా నుండి ఉత్తర్‌ప్రదేశ్‌కు అక్రమంగా తరలించుకుపోతున్న 31.06కేజీల గంజాయిని శనివారం భద్రాచలం సమీపంలో ఎక్సైజ్ ఎన్ఫోర్మెంట్ అధికారులు పట్టుకున్నారు. ఒడిస్సాలో కొనుగోలు చేసిన రూ.11 లక్షల విలువచేసే గంజాయిని యుపి లోని బాండా జిల్లాకు చెందిన అంజనీ కుమార్ సంజీవ్ కుమార్ లు యుపి 78బిబి 9459 నెంబర్ గల కారులో గంజాయి తరలిస్తున్నారనే పక్కా సమాచారం మేరకు స్థానిక ఎక్సైజ్ చెక్‌పోస్టు వద్ద తనిఖీలు నిర్వహించారు. ఈ తనీఖిల్లో పలు వాహనాలు ఆపి సోదాలు చేస్తుండగా యూపికి చెందిన ఓ కారు అటుగా రావడంతో ఆపి తనిఖీ చేయడంతో ఆ కారులో గంజాయిని గుర్తించారు. దీంతో కారుతో పాటు రెండు సెల్‌ఫోన్లను స్వాదీనం చేసుకుని ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు. గంజాయి పట్టుకున్న వారిలో ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ సిఐ శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ ఎంఏ కరీం, కానిస్టేబుల్ సుధీర్, వెంకటేశ్వర్లు, హరీష్, విజయ్, ఆనంద్, హనుమంత్, ఉపేందర్ తదితరులున్నారు.

# రైతు భరోసాపై సర్వే



**ప్రజాపక్షం/అన్నపురెడ్డిపల్లి:** అన్నపురెడ్డిపల్లి మండలంలో రాష్ట్ర ప్రభు త్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసాను అమలు చేయుట కొరకు సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో భాగంగా మండల తహసీల్దార్ జగదీశ్వర్ ప్రసాద్ మండలంలో ఉన్నటువంటి భూములకు పట్టాదారు పాస్ పుస్తకాలు పొంది ఉండి వాటిని వ్యవసాయ పనులకు వినియోగింకుండా, పారిశ్రామికంగా ఇటువ బట్టీలకు, జామాయిల్ క్ర అర్ధిలకు, వివిధ రకాల పరిశ్రమలకు వినియోగిస్తున్న భూములను గుర్తించి వాటిపై సర్వే నిర్వహించారు. ఇటువంటి భూములకు తప్పకుండా నాలా అనుమతులు తీసుకొని వ్యాపారాలు నిర్వహించుకోవాలని లేని పక్షంలో తగిన చర్యలు తీసుకుంటామని సంబంధిత రైతులకు తెలిపారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి అనూష, గిర్ధవర్ మధు, సర్వేయర్ వినయ్, రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్‌టిఆర్ 29వ వర్ధంతి




**ప్రజాపక్షం/అశ్వాపురం:** నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా హెవీ వాటర్ ప్లాంట్ టిఎన్‌యుసి వారు కాలనీ గేట్‌లో ఎన్టీఆర్ ఘనంగా నివాళులర్పించారు. సందర్భంగా టిఎన్‌టియూసి కన్వీనర్ కూరపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ టిడిపి అధ్యక్షులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ఆయన దివికేగిన ఆయన చేసిన అభివృద్ధి, సేవలు అందరి మనసుల్లో ఎప్పటికీ ఉంటాయని అన్నారు. అనంతరం ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ రాయల రాజేష్, ఎస్‌కే యూసుఫ్, మండల అధ్యక్షులు తుళ్లూరు ప్రకాష్‌రావు, రాయల్ భాస్కరరావు, రాయల సత్యనారాయణ, కందుల శ్రీనివాసరావు, తాజుద్దీన్, బాజీబాబా, కాకాని రామచంద్రరావు, కిషోర్, శివకామేశ్వరి గ్రూప్ డైరెక్టర్ పిచ్చేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్‌ల్యాండ్‌లో డబుల్ రిజిస్ట్రేషన్లు

**-వైరా సబ్ రిజిస్ట్రార్‌కు సంజాయిషీ లెటర్**

**ప్రజాపక్షం/కొణిజర్ల :** గత ఏడాది డిసెంబర్ 28న రాత్రిపూట జరిగిన రిజిస్ట్రేషన్‌లలో ప్లాట్‌నెంబర్ 6, 80, 10, 134, 135 కు సంబందించి విక్రయ లావాదేవీలు తప్పుగా జరిగాయని తమ దృష్టికి వచ్చిందని పర్యవేక్షణ లోపం కారణంగా పై నెంబర్లలోగల విల్లాలు డబల్ రిజిస్ట్రేషన్ జరిగాయని తాము గుర్తించినట్లు గ్రీన్‌ల్యాండ్ నిర్వాహకుడు మక్కెన రాము వైరా సబ్ రిజిస్ట్రార్‌కు లేఖ అందించారు. ఇట్టి విషయాన్ని ఇప్పటికే సంబందిత కొనుగోలు దారులకు తెలియజేశామని విక్రయ లావాదేవీల రద్దుకు వారు సహకరించడానికి ముందుకు వచ్చారని తెలిపారు. సంబందిత రిజిస్ట్రేషన్ లు రద్దు పరచడానికి తాము సిద్దంగా ఉన్నట్లు వారు పేర్కొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి



**ప్రజాపక్షం/వైరాః** వైరా మున్సిపాల్ కార్యాలయం వద్ద తెలంగాణ మున్సిపాల్ కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్(ఏఐటియుసి) ఆధ్వర్యంలో కార్మికుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యేసురత్నం, రాష్ట్ర సహాయ కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈస ందర్భంగా రాష్ట్ర ప్ధాన కార్యదర్శి కె.యేసురత్నం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాల్ కార్మికులందరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఏఐఐయుసి ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, జిల్లా అధ్యక్షులు గాదె లక్ష్మీ నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు గారపాటి అశోక్, మున్సిపాల్ యూనియన్ నాయకులు రాయపూడి శ్రీను, పిడియాల లక్ష్మ య్య, స్వామిదాస్ తదితరులు పాల్గొన్నారు.